# అంతర్యాగాలే!

ద్వేషం పతనానికి దారితీస్తుంది. ప్రేమ మనిషిని మరొక మెట్టు పైకి ఎక్కిస్తుంది. ఇచ్ఛ — ద్వేషం ఈ రెండే మనిషిని మనీషిని చేయగలవు; లేదా పతితుణ్ణి చేయగలవు. ద్వేషంలోంచి ప్రేమను సృష్టించుకుంటే జీవితంలో ఏ కలతలు వుండవు.



ఇచ్ఛాద్వేష సముత్థేన
ద్వంద్వమోహేన భారత!
సర్వభూతాని సమ్మోహం
సర్గే యాన్తి పరన్తప!

ఇది సామాన్యుని వాక్యం కాదు. సాక్షాత్తు ఎప్పరచయిత శ్రీ కృష్ణభగవాను అన్నదే కనుక అందరూ శిరసావహిస్తారు. నాలుగు రచనలు చేసి రచయిత ననిపించుకున్నంత మాత్రాన నేను మాత్రం మనిషిని కాకపోయానా? అరిషడ్వర్గాతీతుడి నేమీ కాను — అతి సామాన్యమానవుడినేనని మనసా అంగీకరిస్తున్నాను కనక, నా గురించి చెప్పుకోడానికి నే నేమీ సిగ్గుపడటం లేదు.

* * *

నే నెప్పుడు వెళ్ళినా చాటంత ముఖం చేసుకుని, నవ్వుకుంటూ ఎదురు వచ్చి "రారా, తమ్ముడూ!" అని ఆప్యాయంగా భుజంమీద చెయ్యివేసి తీసుకువెళ్ళే అక్కయ్య ఈవాళ ఇంత ముభావంగా, ఇంకా సరిగ్గా చెప్పాలంటే పుట్టెడు దుఃఖంతో మునిగిఉన్నదానిలా ముఖం పెట్టుకుని చూస్తూ ఎందుకూరుకున్నదో నా కేమీ అర్థం కాలేదు. 'ఏం జరిగింది చెప్మా?' అని గుండె దడదడ లాడుతూంటే ఎలాగో నిగ్రహించుకొని "ఏం అక్కయ్యా! అంతా కులాసా?" అనేసి, బూట్సు విప్పుకునే నెపంతో ముఖం దించుకుని ఓరకంట అక్కయ్యను గమనిస్తూనే ఉన్నాను.

"ఆఁ" అంది బరువుగా అక్కయ్య.

అది మరీ వేడిగా గుచ్చుకుంది నాకు. ఎన్నడూ కోపం రానివాళ్లకి కోపం వస్తే ఎదుర్కోటానికీ, ఎన్నడూ కంట తడిపెట్టనివాళ్ళు రోదిస్తే ఓదార్చటానికీ తగని భయం నాకు. అక్కయ్యకంట్లోంచి జారిన నీటిబిందువు చూసి, నన్ను నేను కాపాడుకోవడం కోసం చూడనట్లు నటించి, టవలు తీసుకుని బాత్‌రూమువైపు వెళ్ళిపోయాను.

నేను స్నానంచేసి వచ్చేసరికి అక్కయ్య కాఫీ తెచ్చి టేబిలుమీద తయారుగా పెట్టింది. దాలో నేను ఆలోచించుకుంటూ గప్పున గుటక వేయటంలో అంగుడు అంటుకుపోయింది. నా అవస్థకు అక్కయ్య కొంచెం బాధగా ముఖం పెట్టటంతో నాకు కొంచెం సత్తువ వచ్చింది. అదే సమయమనుకుని "అక్కయ్యా! బావ. ." అని నా నోట్లో మాట నోట్లో ఉండగానే "వెళ్ళేరు ... హైదరాబాదు" అనేసి అత్యవసరమైన పని ఉన్నట్టుగా లేచి వెళ్ళిపోయింది వంటింటివైపు

ఇదేదో భర్తగారితో గిల్లికజ్జా, గాలి దుమారం

"ఏం? మాట్లాడవేం! ఛరుగో. . . భగవదీ శకాడా తీసుకున్నావా! నీలాంటివాళ్ళు ఆ మహాగ్రంథాన్ని తాకటానికికూడా అర్హులు కారు. కాని, దీనిమీద ప్రమాణం చెయ్యి. నువ్వు నిజంగా అతని స్నేహితుని చెల్లెలివేనా? అతను చెబుతూన్న కథంతా నిజమేనా?" అని విసురుగా పుస్తకం తీసి చేత్తో పట్టుకుని మొండిగా చూశాను.

ఆమె కొంతసేపు భయం తొంగి చూసింది. నా లో బలం రెట్టింపయింది. అదో పశుబలం లాంటిది! "చెబుతావా? చెప్పవా?" అంటూ రెండు చేతులతోను ఆమె గొంతు పట్టుకున్నాను. కాసేపయ్యాక ఆమె గింగిర కొట్టుకుంటూంటే ఒక్కఊపున తోసేశాను.

ఆమె మెల్లగా లేచింది. ముఖంలో ఏ భావమూ కన్పించటం లేదు. నా వైపు విచిత్రంగా చూస్తూ, ఆ పుస్తకం రెండు చేతులతోను పట్టుకుని అంది: "నేనూ ఆయన స్నేహితుని చెల్లెల్నికాను. ఆయనగూడా, నా తో ఉన్న సంబంధాన్ని చెప్పుకుందికి ఇష్టపడక లోకం చేత వినా మాటలూ పడ్డానికి కూడా సిద్ధపడ్డారాయన. అలాంటప్పుడు నేను మాత్రం ఎలా చెప్పను?" చెక్కు చెదరకుండా, నదురూ బెదురూ లేకుండా ఆమె అలా అంటూంటే నా కోపం తారాజువ్వలా ఝుంఝుమని లేచింది.

"సంగతాచి ఏబుర్లు మరి చెప్పకు! అక్రమ సంబంధాన్ని చెప్పుకుందికి ఎవరుమటుకు ఇష్టపడతారు? నువ్వు చెప్పకపోయినా నాకు తెలుసు. కాని నేను చెప్పేంది మాత్రం విను! నీమూలంగా అన్యోన్యమైన దాంపత్యమొకటి పటాపంచలైపోతూంది. అతను భార్యకు విడాకులివ్వడానికి కూడా సిద్ధపడ్డాడు. . ." ఆమె ఆశ్చర్యం నా నోరు మూసింది.

"అక్రమ సంబంధమా? విడాకులా! శివ శివా !" రెండు చెవులతో పాటు కళ్ళుకూడా మూసుకుందామె. ఎందుకో ఆమె అంత పటించలేని మనిషని ఓ పక్క నించి అనిపిస్తూంది నాకు. కాని, నేను చొరవచేసి ఇలాంటి పరిస్థితి తెచ్చి పెట్టుకోవటంచేత, నాలుగు దమ్ములాగా దులిపేసాలన్న పట్టుదల ఒకటి తీవ్రమైంది.

ఆమె ఏడుస్తూంది. ఓదార్పులన్నింటా జాలి వేసింది. కాని, ఛీ ఛీ, నేను అసలు వెళ్ళిన దెందుకు? అటుంచిటు తిరిగి ఆమె నోదార్చటమేమిటి? జాలి, జుగుప్స లాంటివన్నీ ఆమడ దూరం పారిపోయాయి.

నావైపొకసారి హీనంగా చూసి తల మరోవేపు తిప్పుకుని అందామె: "ఆయన ఎంతో దయామయుడు. సచ్ఛీలుడు. అటువంటివాడికి నామూలంగా ఈ దుర్గతి, అపవాదూ ఎన్నడూ రాకూడదు! ప్రత్యుపకారం చెయ్యలేకపోయినా, అపకారం మాత్రం చెయ్యలేను." ఆమె ఊపిరి బిగబట్టి వదిలిన తీరులో, మనోనిశ్చయం వెల్లడి అవుతూంది.

ఆమె చెబుతూంది.

"మా అమ్మపేరు సుభద్ర. యౌవనదశలో నీలకంఠం అనే కాపీతోటల యజమానివలన మోసపోయిన కారణంగా వేరే పాపటోకులోని కొచ్చాను. తరవాత అతనూ పోయాడు. మా అమ్మ పోయినా గడన తొక్కున్నట్లేదట ఎన్ని అవస్థలు పడిందో తెలియదు కాని, నాకు తెలిసిన దగ్గిరనించీ స్కూల్లో టీచరుగానే చేస్తూండేది. నేను స్కూలు ఫైనలు పాసయ్యేసరికి ఆమెకూడా నాకు కరువైంది. కాని, అదే స్కూల్లో నాకు ఉద్యోగం లభించింది. ఒంటరిదాననని నే నంటే అందరికీ అలుసే! మాస్టర్లు కొందరు, హెడ్మాస్టరు సహితంగా విషపుచూపులతో నన్ను కాల్చేస్తూండేవారు.

"ఒకనాడు జరగబోయిన దారుణాన్నించి భగవత్కృప వలన ఎలాగో బయటపడి ఉద్యోగం వదిలి ఆ ఊరు నించి పోవడానికి నిశ్చయించుకున్నాను. మరుసటి రోజు డి. ఇ. ఓ. ఇన్స్పెక్షను జరుగుతూంది అతని సమక్షంలోనే రాజీనామా ఇచ్చేసి, అతను రాజీనామా ఇవ్వటానికి కారణం అడుగుతూంటే 'ఇది' అది

# సరికొత్త స్వయంవరం

ఇది నిజంగా జరిగింది. ఎప్పుడో, ఎక్కడో కాదు — మొన్నమొన్ననే మన దేశం లోనే. ఉత్తరప్రదేశ్‌లోని బందా జిల్లా కలింజర్ గ్రామంలో 1968 మే 25 న జరిగిన సంఘటన ఇది.

ఆ ఊళ్లో ఆ రోజున ఓ అమ్మాయికి పెళ్ళి. అమ్మాయి పెళ్ళేమిటి, అబ్బాయి లేకుండా అంటారా? ఇది అంతే. ముహూర్తం నిర్ణయం అయింది. పెళ్లికి పందిరి వేయించరు. రావలసిన బంధువులు, మిత్రులు అందరూ వచ్చేశారు. అమ్మాయికి అలంకరణ చేశారు. కొత్తబట్టలు కట్టారు. పెళ్లిపందిట్లో కూర్చోపెట్టారు. ఇక పెండ్లికుమారుడు రావడమే తడవు — పెళ్లి అయిపోతుంది. పెళ్లికొడుకు బృందం వారి రాకకోసం అమ్మాయి తరఫువారు వేయి కళ్లతో ఎదురుచూస్తూ కూచున్నారు. మరి కొందరు ఎదురుతెన్నులు చూస్తున్నారు కూడాను. అలా అలా ఎదురుచూస్తున్న ఆడపెళ్లి తరఫువారి చెవిన ఓ గాలివార్త పడ్డది, పెండ్లికుమారుని తరఫువారు వచ్చేస్తున్నారని. అలాటి వార్త ముగ్గురు మోసుకొచ్చారు. ముగ్గురు తెచ్చిన వార్తలు మూడు. . . ఒకటి కాదు. ముగ్గురు పెళ్లికొడుకులు తయారై మూడు బృందాలుగా ముహూర్తానికి వచ్చేస్తున్నారని.

నిజంగానే మరికొన్ని నిమిషాల వ్యవధిలో మూడు బృందాలు వచ్చాయి. ముగ్గురు పెళ్లికొడుకులు చూడ ముచ్చటగా ఉన్నారు. ప్రతి పెళ్లికుమారుని తలిదండ్రులు, పెద్దలు ముందుకువచ్చి, అమ్మాయిని తమ వరునికే ఇచ్చి చేయాలని విడివిడిగా పట్టుబట్టారు. ఆ అమ్మాయిని చేసుకునే హక్కు తమకే ఉన్నట్లు ముగ్గురు పెళ్లికొడుకులు వాదించారు.

ఆ అమ్మాయి తలిదండ్రులు తనను ఎన్నికచేశారు గనక, ఆమెను పెళ్లాడే హక్కు తనకే ఉన్నదని ఒకతను గట్టిగా వాదించాడు. తాను వధువు కుటుంబానికి బాగా అయినవాడినని, దగ్గిరి బంధువునని కనక ఆ అమ్మాయిని చేపట్టే హక్కు తనదేనని రెండవవాని పిడివాదం. ఇక మూడవ వరుడు. పరీక్షమందిరంలో ఆమెను చూచాడట. ఆమె అతన్ని చూచింది. పరీక్ష వ్రాయడం మాని ప్రేమించేసిందిట. అతనూ వెంటనే తొలిచూపుతోనే ప్రేమించేశాడు. తొలిచూపుతోనే మనసులు పెనవేసుకున్నాయని, అసలు సిసలు ప్రేమకు అదే దాఖలా అని, కనక ఆమెను పెళ్లాడే హక్కు ప్రేమించిన తనకే ఉన్నదని మూడవ పెళ్లికొడుకు పట్టుదల.

పెద్దలు ఎంత ప్రయత్నించినా, ముగ్గురిలో ఎవరూ వినుదలుకోలేదు. చివరకు ఈ తగాదా పరిష్కరించమని అన్ని పక్షాలవారు గ్రామపెద్దను ఆశ్రయించక తప్పిందిగాదు.

అయితే, పితలాటకంలో పెద్దరికం పనిచేయ లేదు. ఆ గ్రామపెద్ద ఎటూ తెల్చి చెప్పలేని సందిగ్ధంలో పడ్డాడు. ఎటుగా, ఎవరి పక్షంగా తీర్పు చెప్పినా, కొట్లాటలవరకు వచ్చి ప్రమాదించే పరిస్థితి ఏర్పడ్డది. అతగాడు చల్లగా పోలీసులకు వర్తమానం పంపాడు.

పోలీసులకుమాత్రం ఈ చిక్కు విడదీయడం ఎలా సాధ్యం? ఏది ధర్మం? ఏది అధర్మం? వారికి మతులు పనిచేయక, బందా న్యాయమూర్తి శరణుజొచ్చారు. చివరకు న్యాయస్థానమే గదా న్యాయమైన తీర్పు ప్రసాదించవలసింది.

బందా న్యాయమూర్తి ఘటికుడు. ఆరితేరినవాడు! మొత్తానికి సాధించాడు. ఎలా? అతను పెళ్లికుమార్తెను పిలిచి, "అమ్మాయీ! నీకు ఈ ముగ్గురిలో ఎవరంటే ఇష్టమో చెప్పమ్మా" అని లాలించాడు. న్యాయనేత్రాల కన్న, ఇలాటి విషయంలో కన్నెమనసే నిజం చెబుతుందని న్యాయమూర్తి గ్రహించాడు. ఆమె వెనక, ముందు ఆలోచించలేదు. అసలు ఆలోచించడానికి ఇదేం పెద్ద సమస్య అన్నట్లు 'మూడు' అనేసింది. తొలిచూపులోనే మనసును దొంగిలించి, ప్రేమను ఇచ్చేసిన వరుడు అతను.

వెంటనే న్యాయమూర్తి చిరునవ్వు విసిరి, తీర్పు చెప్పాడు, "ఆమెను మూడవ వరునకు ఇచ్చి వివాహం జరిపించాలి" అని.

—వి. సుక్రాంకర్

చెప్పలేక ఊరుకున్నాను.

"తరవాత ఆయన నన్ను ప్రత్యేకంగా పిలిచి నా గురించిన వివరాలన్నీ ఆత్మీయంగా అడుగుతూంటే ఏమీ దాచబుద్ధికాక స్పష్టంగా చెప్పేశాను. అంతా విని ఆయన కళ్లంట నీళ్లు పెట్టుకున్నారు. కారణం అడిగితే, ఆయనకు అచ్చు నన్ను పోలిన చెల్లెలుండేదని, చచ్చిపోయిందని చెప్పారు. నాలో ఆమె కనిపిస్తూందట. నన్ను తనతో వచ్చి ఉండిపొమ్మన్నారు. తనతో చెప్పిన ఈ కథ సాంతం ఇంకెవరితోనూ చెప్పవద్దని, లోకం నీచంగా చూస్తుందేమోనని స్నేహితుని చెల్లెల్ని అని చెప్పారు.

"పాపం ఆయన ఎన్ని చెప్పినా నమ్మలేదు, అపార్థం చేసుకుని బాధ పడుతున్నారని నాకు తెలిసింది, నా కోసం కల్పించటమెందుకు? జరిగినది జరిగినట్లు చెప్పండి, లేదా, నా మానాన నన్ను పోనివ్వండని ఎంత చెప్పినా వినలే దాయన. ఒక్కరికి తప్ప ఆయన మనసులోని రహస్యాలింకెవరికీ చెప్పుకోలేరట. ఆయన పెద్ద పరిస్థితులన్నీ అనుకూలపడలాయని నన్ను ఉండబెట్టేశారు!"

"ఎవరు వారు?!" అంతసేపూ స్తబ్ధంగా కూర్చున్న నాకు అప్రయత్నంగా నోరు విడింది.

"ఎవరో కృష్ణమోహనుట, ఆయన బావమరిదిట. ఆయన రచయితట. విశాలహృదయులూ, ఉన్నత సంస్కారులూనట. వారి అక్కయ్యను నన్ను పెళ్ళి చేసుకుంటారని ఆయన ఆశ. అమ్మాయి కోసం ఇప్పుడే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు."

"పోనీ, ఆయనే అపార్థం చేసుకుంటేనో?"

"గౌరవనీయుల్ని గురించి మీకు తెలిసీ తెలియని మాటలాడకండి! అర్థం చేసుకుంటారో, అపార్థమే చేసుకుంటారో తెలియకనే వారంత ధైర్యంగా చేశారు."

"క్షమించండి... మీరు... క్షమించండి..." సిగ్గుతో, నా మీద నాకే కలిగిన అసహ్యంతో తలవొంచిన నా ముఖాన్ని తేరిపార చూసి తెల్లబోతూం దామె.

"మీరు రచయితలా అంత గౌరవనీయులు... కృష్ణ... మోహన్ అంటే మీరేనా!" ఆమె ఆశ్చర్యపోయింది.


"మీరు... మీరేనా! ఇంత నాటకం ఆడవలసివచ్చె ముందు మీ పేరు చెప్పేయవలసిన మాట. ఏమైనా నన్ను ఆటాడించి కపటంగా ప్రవర్తిస్తున్నారు." అని మాదిరి సిగ్గుపడుతూ దం పంపుకుంది.

ఎంత నాటకం కాదని చెప్పినా ఆమె నమ్మలేదు! నా అదృష్టం కాదంటే, పెద్దవారు రమ్మన్నా రావు. "పోనీలెండి. మీరు నమ్మినా, నమ్మకపోయినా ఒక్కటే చెప్పాను!" అన్నాను.

ఆమె కనుకొసల చూసి నవ్వింది, "చెప్పండి" అంటూ.

"ఈ రాత్రి జరిగిన సంఘటన... మనిద్దరికీ తప్ప ఇంకెవ్వరికీ, కనీసం మా బావకు కూడా తెలియకూడదు." సిగ్గుతో సగం చచ్చి చెప్పాను.

"ఓహో! మీ నాటకంలో పటుత్వం చెడుతుందనా? భలేవారే. అలాగే లెండి" అని ఈ మారు మరీ అందంగా నవ్వింది.




"గుడ్‌నైట్! గుడ్‌లక్! తలుపు లేసుకుని హాయిగా పడుకోండి" అంటూ చరచరా వచ్చి మేడ ఎక్కి పిల్లిలా పడుకున్నాను.

మరునాడు ప్రొద్దుటే కాఫీ తీసుకుని వచ్చిన అక్కయ్య ముఖంలో కొత్తదనం కొట్టొచ్చినట్లు కనిపించింది. నేను కాఫీ తాగుతూంటే అక్కయ్య అంది "నేను నిన్ను బుద్ధిహీనుడివనే కాను, దొంగవి కూడా!" అని.

నా దొంగతనం పసిగట్టేసిందేమిటి చెప్మా! అని భయపడ్డాను.

"రాత్రి మీ ఇద్దరి సంభాషణ విన్నాను. ఆ అమ్మాయి ఉదాత్త శీలవతి. నాకు ... నాకు పశ్చాత్తాపమేమయింది. మీ బావకు ఆ అమ్మాయిని గురించిన వివరాలు మరేమీ అడగకు. వివరాలు బయటపడితే ఇరిగి ఈ చిన్నతనం మనకే వస్తుంది. అడగవుకదూ!" అనేసరికి నేను తెల్లబోయాను.

బావ పిలిచాడు. మా ఇద్దరి దొంగతనాన్ని వెల్లడించకుండా బావ చెప్పేదంతా విన్నాను. బావ అన్నాడు:

"కృష్ణా... అంతటి దిక్కూ దివాణం లేనివాళ్లు ఎంతోమంది ఉన్నారు కదా, అందరినీ ఎందుకు నే నాదరించలేదు అనే ప్రశ్న తప్పక వేస్తావు నువ్వు. ఇదివరకు అడక్కపోతే ఇప్పుడైనా వెయ్యి. తప్పులేదు. నా కేమీ అంత విశాలహృదయం లేదు. నేనూ స్వార్థపరుడినే. ఈ అమ్మాయి తల్లి సుభద్ర నాకు స్వయాన పినతల్లి. ఆ నిజం ఆ అమ్మాయి దగ్గర ఒప్పుకుందికే సిగ్గువేసింది నాకు. మధ్యపెట్టి తీసుకొచ్చాను. అందరికీ నిజం చెబితే, నా పినతల్లి పతిత అని నిందిస్తారు, నేను చులకనవుతానని చెప్పలేదు. నేనూ దొంగనే!"

నేను నిర్ఘాంతపోయాను. ఓ నిమిషం బుర్ర పనిచెయ్యటం మానేసింది.

"ఏమంటావు? నా దొంగతనం కాసేదావు కదూ?" అన్నాడు నవ్వి.


"అనుమానమేముంది? నేనూ దొంగనే! ఆ అమ్మాయిని పెళ్లి చేసుకుంటాను" అన్నాను.

బావ అమాంతం నన్ను కౌగిలించేసుకున్నాడు. "నీది విశాలహృదయం, సంస్కార హృదయం." బావ ఒక మూల తెగ పొగిడేస్తున్నాడు.

"తమ్ముడూ, ఎంత మంచివాడివిరా!" అక్కయ్య మరోమూల తన దొంగతనం దాచాలని పొంగిపోతూంది.

వాళ్లందరి దొంగతనాలూ నాతో చెప్పుకుని శాంతి పొందారు. కాని, నాది కనీసం దొంగతనమైనా కాదే... దాని పేరేమిటో నాకు తెలియదు... దానిని ఇంకెవరితో చెప్పుకునేది?

★

వాయిదాలమీద ట్రాన్సిస్టర్
ప్రపంచ ప్రసిద్ధమైన నేషనల్ డీలక్స్ 3 బాండ్ల అఖిల ప్రపంచ పోర్టబుల్ ట్రాన్సిస్టర్.

రు. 320-0 ఖరీదుది రు. 10/-0 నెలసరి వాయిదాలమీద పొందండి. ప్రతి గ్రామానికి టౌనుకు పంప బడగలదు. వివరములకు:
TELE CENTRE (WAP-10)
P.B. 1484, Delhi-6.